indiavidya.com

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - మాదిరి ప్రశ్నాపత్రం-2

## సాంఘిక శాస్త్రం - పేపర్-II - బ్లూప్రింట్

## [సమకాలీన ప్రపంచం, భారతదేశం (చరిత్ర-పౌరశాస్త్రం)]

**మార్కులు : 40** **సమయం : 2 గం॥ 45 ని॥లు**

## బ్లూ ప్రింట్

| | Essay Questions | Short Answer Questions | Very Short Answer Questions | Objective Questions | |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య<br>ప్రశ్నల భారత్వం | (4)<br>(4 మా) | (6)<br>(2 మా) | (7)<br>(1 మా) | (10)<br>(1/2 మా) | మొత్తం |
| విద్యాప్రమాణం | | | | | |
| విషయావగాహన | 1(4మా)<br>(1×4=4 మా) | 2 (2 మా)<br>(2×2=4 మా) | 3 (1 మా)<br>(3×1=3 మా) | 10 (1/2 మా)<br>(10×1/2=5 మా) | 16 మా |
| ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించటం | 1 (4 మా) | - | - | - | 4 మా |
| సమాచార నైపుణ్యాలు | | 1 (2 మా)<br>(1×2=2 మా) | 4<br>(4×1=4మా) | | 6 మా |
| సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట | 1<br>4(మా) | - | - | - | 4 మా |
| పట నైపుణ్యాలు | 1 (4మా)<br>(1×4=4 మా) | 1 (2మా)<br>(1×2=2మా) | - | - | 6మా |
| ప్రశంస, సున్నితత్వం | - | 2<br>(2×2=4 మా) | - | - | 4 మా |
| | | | | మొత్తం = | 40 మా |

indiavidya.com

indiavidya.com

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - మాదిరి ప్రశ్నాపత్రం - 2
## సాంఘిక శాస్త్రం - పేపర్-II
## [సమకాలీన ప్రపంచం, భారతదేశం (చరిత్ర-పౌరశాస్త్రం)]

మార్కులు :40 సమయం : 2 గం॥ 45 ని.లు.

I ఈ క్రింది వ్యాసరూప ప్రశ్నలలో నాల్గింటిని రాయండి. 4 × 4 = 16 మా

సమాధానంను 12 నుండి 15 వాక్యాలలో రాయండి.

1. ఎ) ఆధునిక యుద్ధాలకు పారిశ్రామికీకరణ కారణమయిందని ఎలా చెప్పగలవు? (వి.అ.)

(లేదా)

బి) లోక్ అదాలత్ ప్రయోజనాలేవి? (వి.అ.)

2. ఎ) కింది పేరాను చదివి 'బ్రిటీషువారి విభిజించి పాలించు' పై వ్యాఖ్యానించండి. (ఇ.పా.వ్యా.)

నిరాశతో తమ పాలనపై తిరగబడుతున్న భారతీయులతో ఎలా వ్యవహరించాలో బ్రిటన్‌కు తెలియలేదు. ప్రజలపై కాంగ్రెస్‌కు ఉన్న పట్టు బలహీనపడేలా చేసి దానిని దండించటానికి గల మార్గాలకోసం చూశారు. దేశప్రజలకు ప్రాతినిధ్యం వహించటానికి కాంగ్రెస్‌కు ఏమి అధికారం ఉందంటూ అనుమానాలను లేవనెత్తసాగారు. ఇదే అదనుగా 'విభజించి పాలించు' అన్న సిద్ధాంతాన్ని వాళ్లు పూర్తిస్థాయిలో అమలు చేశారు.

ఈ దిశగా బ్రిటిష్ ప్రభుత్వం ముస్లిం లీగు ప్రణాళికలకు మద్దతు ఇచ్చి, ప్రోత్సహించి కాంగ్రెస్‌కి ఇచ్చే ప్రాముఖ్యతను తగ్గించసాగింది. ఈ కాలంలోనే ముస్లిం లీగు, ఎం. ఎ. జిన్నా వంటి నాయకులు ప్రజారాజకీయాలలో క్రియాశీల పాత్ర పోషించసాగారు.

indiavidya.com

(లేదా)

బి) కింది పేరాను చదివి సామాజిక మార్పు కోసం రాజ్యాంగం ఏమి చేసిందో వ్యాఖ్యానించండి. (ఇ.పా.వ్యా)

సామాజిక మార్పునకు దోహదం చేసే అనేక అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయి. అంటరానితనాన్ని నిషేధించటం గురించి మీరు చదివారు. దీనికి ఒక మంచి ఉదాహరణ రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లను కల్పించటం. ఈ బృందాలు తరతరాలుగా ఎదుర్కొన్న అన్యాయాలను అధిగమించటానికి, వాళ్ల ఓటు హక్కుకి సరైన అర్థాన్ని ఇవ్వడానికి సమానత్వంకి కేవలం సమానత్వానికి హక్కు ఇస్తే సరిపోదని రాజ్యాంగ నిర్మాతలు విశ్వసించారు. వాళ్ల ప్రయోజనాలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాజ్యాంగ చర్యలు అవసరం. అందుకనే షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రయోజనాలను కాపాడటానికి శాసన సభా స్థానాల రిజర్వేషను వంటి అనేక ప్రత్యేక అంశాలను రాజ్యాంగ నిర్మాతలు కల్పించారు. ఈ వర్గాలకు ప్రభుత్వరంగ ఉద్యోగాలలో రిజర్వేషన్లకు కూడా రాజ్యాంగం అవకాశం కల్పించింది.

indiavidya.com

3. ఎ) స్వాతంత్ర్యం రాక మునుపు బ్రిటీషువారిని పారద్రోలడమే రాజకీయ పార్టీల పని. ప్రస్తుతం మనదేశంలోని వివిధ రాజకీయ పార్టీలు ఏ పనులు చేస్తున్నాయో తెలుపండి. (స.ప్ర.ప్ర.)

(లేదా)

బి) పొరుగు దేశాలతో శాంతి, సంబంధాలు నెలకొల్పడానికి మనదేశం చేపట్టాల్సిన చర్యలను సూచించండి.

4. ఎ) ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి. (పటనైపుణ్యాలు)

1) ఫిన్‌లాండ్ 2) రష్యా 3) జర్మనీ 4) జపాన్

(లేదా)

బి) 1) ఇంగ్లాండు 2) ఫ్రాన్స్ 3) అమెరికా సంయుక్త రాష్ట్రాలు 4) న్యూఢిల్లీ

**II స్వల్ప సమాధాన ప్రశ్నలు :**

**ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను 5 లేదా 6 వాక్యాలలో వ్రాయండి. 6 × 2 =12 మా**

5. రష్యన విప్లవం వలన సమాజంలో వచ్చిన మార్పులను ఏవైనా నాలుగింటిని పేర్కొనండి. (వి.అ.)

6. భారత జాతీయ సైన్యంలో భారత సైనికులు చేరడానికి కారణాలేమిటి? (వి.అ.)

7. 2014 సాధారణ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు గెలిచిన సీట్ల సంఖ్యను సూచించే కింది 'పై' రేఖా చిత్రాన్ని పరిశీలించి, రాజకీయ పార్టీల బలబలాలను విశ్లేషించండి. (స.వై.)

indiavidya.com




మొత్తం స్థానాలు : 543

2014 సాధారణ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు బలబలాలు.

8. కింది భారతదేశ పటాన్ని పరిశీలించి, ప్రశ్నలకు జవాబివ్వండి. (ప.నై.)

1) హైద్రాబాద్ రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్న రాష్ట్రాలేవి?

2) మొత్తం ఎన్ని రాష్ట్రాలు ద్వీపకల్ప దక్షిణ ప్రాంతాలలో ఉన్నాయి?




*చిత్రం 18.3 :* రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణకు ముందు ద్వీపకల్ప దక్షిణ ప్రాంతంలో వివిధ ప్రాంతాలను చూపించే చిత్రం

indiavidya.com

9. భాషావిధానం జాతిఐక్యతకు ఎలా దోహదపడుతుంది. (ప్ర.సు.)

10. ఐక్యరాజ్యసమితి ఆశయాలలో మీకు నచ్చినవి నాలుగింటిని రాయండి. (ప్ర.సు.)

**III అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు :**

**వీనిని 2 లేదా 3 వాక్యాలలో సమాధానమును రాయండి. 7 × 1 = 7 మా॥**

11. ప్రపంచ యుద్ధాల తరువాత ఏ రెండు దేశాల నాయకత్వం కింద మిగతా దేశాలు కూటములుగా ఏర్పడ్డాయి? (వి.అ.)

12. అలీనోద్యమం అంటే ఏమిటి? (వి.అ.)

13. రెండవ ప్రపంచయుద్ధ కాలంలో జపాన్‌లోని ఏ రెండు నగరాలపైన అణుబాంబులు వేయటం జరిగింది? (వి.అ.)

కింది బార్ గ్రాఫ్‌ను పరిశీలించి, ప్రశ్నలకు జవాబివ్వండి. (స.నై.)

14. ఏ సంవత్సరంలో అత్యధిక సవరణలు చేయబడ్డాయి?

15. 1951-60లో ఎన్ని సవరణలు చేసారు?

16. రాజ్యాంగం అమలులోనికి వచ్చిన దగ్గరి నుండి 2013వ సంవత్సరం వరకు చేసిన మొత్తం సవరణలు ఎన్ని?

17. రాజ్యాంగ సవరణ అంటే ఏమిటి?

indiavidya.com




*రేఖాచిత్రం 17.1 : 1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.*

**IV లక్ష్యాత్మక ప్రశ్నలు :**

**కింది వానిలో సరియైన సమాధానమును సూచించు అక్షరాన్ని బ్రాకెట్‌లో రాయండి. 10 × 1/2 = 5మా॥**

18. కింది వానిలో ఏ హక్కు ద్వారా ప్రభుత్వానికి సంబంధించిన రికార్డు రూపంలో ఉన్న విషయాలను తెలుసుకోవచ్చు?

1) స్వేచ్ఛా హక్కు　2) సమాచార హక్కు　(　)

3) వాక్ స్వాతంత్ర్యపు హక్కు　4) పత్రికా హక్కు

19. దూబగుంటలోని మహిళలు ఈ క్రింది వానిలో దేనికి వ్యతిరేకంగా పోరాడారు? (　)

1) మద్యపానం　2) నదీ ప్రాజెక్టు　3) ఋణాల సేకరణ　4) సైనికచర్య

20. తమిళ తీవ్రవాదుల చేత హత్యగావించబడిన భారతదేశ ప్రధాని (　)

1) ఇందిరా గాంధి　2) రాజీవ్ గాంధి　3) జవహర్‌లాల్ నెహ్రూ 4) మహాత్మాగాంధి

indiavidya.com